**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేది.17-06-2017.**

# దొరికిన బ్యాగ్‌ను నిజాయితీగా అప్పగించిన వ్యక్తికి పోలీస్ కమీషనర్ గారి ప్రశంస

ది.17.06.2017వ తేది నూర్ ఖాన్ అనే వ్యక్తి ఉదయం 10.00 గంటలకు డైల్ 100కు ఫోన్ చేసి తాను తన భార్య తన బైక్‌పై గొల్లపూడి నుండి పెద్ద అవుటపల్లికి బయలుదేరి, కబేళా సెంటర్ మీదుగా పైపుల్ రోడ్డు చేరుకునే సరికి వారి బైక్‌కు తగిలించినటువంటి బ్యాగ్ ఎక్కడో పడిపోయినట్లు గుర్తించినారు. ఆ బ్యాగ్‌నందు 20 కాసుల బంగారం ఉన్నట్లు పిర్యాదు చేయడం జరిగింది. వెంటనే అప్రమత్తం అయిన కంట్రోల్ సిబ్బంది గొల్లపూడి నుండి పైపుల రోడ్డు మధ్యలో ఉన్న సిబ్బందిని ఎలర్ట్ చేయడం జరిగింది. కబేళా సెంటర్ వద్ద ఉన్న షేక్ రఫీ (హెజి-360) అప్రమత్తమై చుట్టు ప్రక్కల వారిని విచారించాడు.

కబేళా సెంటర్ దగ్గరలో ఉన్న వెల్డింగ్ షాపు యజమాని సుభాని మరియు అతని వద్ద పని చేసే ముస్తాఫా పడి పోయిన బ్యాగ్ తమకు దొరికిందని ఫిర్యాదు దారుడు బండిమీదనుండి బ్యాగ్ పడిపోయినపుడు వెంటనే అతనిని ఆపడానికి ప్రయత్నం చేశామని అతను బండి ఆపకుండా వెళ్ళిపోయినాడని ఆ విషయాన్ని హెజి రఫీకి తెలియ జేయడమైనది. అంతే కాకుండా వారికి దొరికిన బ్యాగ్‌ను హోమ్‌గార్డ్ రఫీకి అందచేయడం జరిగినది. అదే సమయానికి అక్కడకు చేరుకున్న ఫిర్యాదు దారుడు నూర్ ఖాన్‌కు ఉన్నతాధికారులకు విషయాన్ని తెలియచేసి, అధికారుల సమక్షంలో నూర్ ఖాన్‌కు అతని బ్యాగ్‌ను అందజేయడం జరిగినది.

నిరుపేద కుటుంబానికి చెందిన సుభాని వెల్డింగ్ పని చేస్తు జీవనం సాగిస్తున్నాడు అతనికి వివాహమై ఇద్దరు కుమార్తెలు.

కష్టపడకుండా సంపాదించిన సొమ్ము అక్కరకు రాదని గ్రహించి, తనకు దొరికిన బ్యాగ్‌ను నిస్వార్ధంగా అప్పగించి తన నిజాయితిని చాటుకున్నాడు. సమాజంలో సుభాని లాంటి నిజాయితీ పరులు ఎంతోమంది ఉన్నారు. వీరందరు సమాజానికి ఎన్నో సందర్భాలలో తమ నిజాయితీని చాటుకుని ఎంతో మందికి ఆదర్శంగా నిలుస్తున్నారు. విలువైన వస్తువులను నిజాయితీగా వాటి సొంతవార్లకు అప్పగించిన సుభానికి మరియు సంగటన తెలిసిన వెంటనే అప్రమత్తమై పోయిన బ్యాగ్ గురించి వివరాలు సేఖరించిన హోంగార్డ్ రఫీని నగర పోలీస్ కమీషనర్ గారు అభినందించి, రూ.5000/- నగదు బహుమతి ఇచ్చారు.విజయవాడ నగర పోలీస్ కమీషనర్ శ్రీ డి.గౌతం సవాంగ్ ఐపిఎస్ గారు అభినందించి, రివార్డును అందించి ప్రోత్సహించారు.

--xx--